విశాలాంధ్ర
ఏజంటుద్వారా/పోస్టుద్వారా
నెలకు రు. 4-70 రు. 5-00
3 నెలలకు 14-00 15-00
6 నెలలకు 28-20 30-00
సంవత్సరమునకు 56-40 60-00
దినపత్రిక 15 పైసలు
ఆదివారంసంచిక 20 పైసలు
చందా వివరాలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం Regd No. 203

# విశాలాంధ్ర

703891

సంపుటి 22 సంచిక 115 | విజయవాడ 10-7-72 సోమవారం | 8 పేజీలు 20 పై.

గొప్పతగ్గింపు ధరలు
లక్ష్మీ డిపార్టుమెంటు స్టోరు
బీసెంటు రోడ్డు — విజయవాడ-2 ఫోన్ : 75033
అనేక రకముల వస్త్రముల మీద 5% నుండి 25% వరకు
31-7-1972 వరకు మాత్రమే ఈ ధర తగ్గింపు కలదు.
త్వరపడండి! అన్నియు తాజాసరుకులే!
పాతవి, నాసిరి కావు.

## బిడ్డికూలి 40 మంది మృతి

### యు. పి. లో

లక్నో, జులై 9

ఉత్తరప్రదేశ్‌లో గోమతినదిపై ఒక బ్రిడ్జి కూలిపోవటంతో 40మంది కార్మికులు మృతి చెందారని అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

బ్రిడ్జిపునాదితనం కావటంతో దానిని కార్మికులు పేల్చివేస్తుండగా యీ దుర్ఘటన జరిగింది.

## సిమ్లా ఒప్పందానికి పీపుల్స్ పార్టీ ఆమోదం

రావల్పిండి, జూలై 9

ఇటీవల శ్రీమతి గాంధీ, భుట్టోలు సిమ్లాలో సంతకం చేసుకున్న ఒప్పందాన్ని పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ ఆమోదించింది.

జె. ఏ. భుట్టో అధ్యక్షతన పీపుల్స్ పార్టీ కేంద్రకమిటీ నిన్న రావల్పిండిలో సమావేశమై ఒప్పందాన్ని ఆమోదించింది.

## సింధీ ప్రజల సమావేశం

స్కార్దర్వీ, జూలై 8

కరాచీలోని లియాఖతాబాద్ ప్రాంతంలో దాషాపరమైన కల్లోలాలను అణచడానికి సైన్యాన్ని విరివిందిన అనంతరం, పార్టీలన్నిటిలో ఉద్రుహాన్నాచే సింధీప్రజల సమావేశాన్ని సోమవారం ఏర్పాటుచేస్తూ సెక్షన్ ప్రకటన విడుదల చేశారు.



దక్షిణ వియత్నాంలో ఒక గుర్తు తెలియని చోటు ★ కీలుబొమ్మ సేన నుండి స్వాధీనం చేసుకున్న స్థావరంలో విముక్తి సైన్యం. శత్రుసేన ఆయుధాలనే తిరిగి ప్రయోగిస్తున్న సైనికులు

## 4 విమానాల కూల్చివేత

హాంగ్‌కాంగ్, జులై 9

నిన్న ఒకరోజున 4 అమెరికా విమానాలను హనోయ్‌లోని ప్రజావిముక్తిసేన విమాన విధ్వంసక శకలక్షేపణాలు కూల్చివేశాయి.

హిట్ ప్రాంతంపై ఒక విమానం కూల్చివేయబడింది. దీనితో మొత్తం కూల్చివేయబడిన విమానాల సంఖ్య 3,731 కి పెరిగింది.

## హ్యూపై విముక్తి వీరులదాడి

### క్వాంగ్‌ట్రి వద్ద తీవ్ర ప్రతిఘటన

సైగాన్, జులై 8

రాచరిక రాజధాని హ్యూపై విముక్తి యోధులు తిరిగి నేడు పెద్దయెత్తున దాడిని ప్రారంభించారు.

హ్యూకి 48 కిలోమీటర్ల దూరంలోవున్న క్వాంగ్‌ట్రినగర శివార్లలో దక్షిణవియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వదళాల ఎదుట దాడికి విముక్తి యోధుల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదురౌతున్నది.

క్వాంగ్‌ట్రవైపు వెళుతున్న దక్షిణ వియత్నాం కీలుబొమ్మ సైన్యం పారాట్రూపర్ దళాలకు రెండవరోజుకూడ బంకర్లలో వున్న విముక్తి యోధుల నుండి ప్రతిఘటన ఎదురౌతున్నదని ఉత్తరరిగ్రేనుండి ఎ. పి. వార్తాసంస్థ విలేకరి తెలియ చేశారు.

విముక్తి యోధులు పేల్చిన రాకెట్లు హ్యూపైన, దక్షిణంగావున్న పూ డాయ్, దానాంగ్‌లపైన వచ్చిపడ్డాయని వార్తలు తెలుపుతున్నాయి.

హ్యూవద్ద పోరాటం నష్టాలు వివరాలు తెలియలేదు. అయితే దానాంగ్‌లో అనధికార సమాచారం ప్రకారం ఒక అమెరికా సైనికుడు చనిపోయాడు. మరికొన్ని భవనాలు, వాహనాలకు నష్టం జరిగింది.

పూడాయ్‌వద్ద ఒక మందు సామగ్రి గిడ్డంగిని ప్రేల్చివేయటం జరిగింది.

నిన్న అమెరికా విమానాలు పొరపాటున అమెరికా గస్తీదళంపై దానాంగ్ వద్ద బాంబులు వేయగా ఇద్దరు అమెరికన్లు చనిపోయారు. మరో 8 మంది గాయపడ్డారు.

సంట్రల్ హైలాండ్స్‌లో కాంటూమ్ నగర్‌వద్ద కూడా యస్ - 4 విమానాలు పొరపాటున జరిపిన మరో దాడిలో ఆరుగురు సైనికులు చనిపోయారు. మరొక ఆరుగురు గాయపడారు.

## పారిస్ శాంతి చర్చలు

### ట్రిన్ వివరణ

టోక్యో, జులై 9

పారిస్ శాంతి చర్చలను "నిర్మాణాత్మకమైన తీవ్రమైన మార్గంలో తిరిగి ప్రారంభించడానికి అమెరికా సిద్ధంగా ఉన్నట్లయితే" పరైన, న్యాయసమ్మతమైన చర్చలు జరుగుతాయి అని ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రి ఎన్‌గెయెన్‌డుయ్‌ట్రిన్ అన్నారు.

గురువారంనాడు హనోయ్‌లో మియానిని పత్రికాప్రత్యేక విలేకరికి ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. "వియత్నాం" ప్రజలు తమ భవితవ్యాన్ని తామే నిర్ణయించుకుంటారు" అని ఆయన అన్నారు.

"యుద్ధంసమస్యను పారిస్ శాంతి సంప్రదింపులలో అమెరికా-వియత్నాం ప్రతినిధులే చర్చించుకోవాలి" అన్నారు.

"సోషలిస్టు దేశాం కాష్రేడ్స్" ఇస్తున్న సాయానికి ఆయన కృతజ్ఞత తెలిపారు.

## కిసింగర్ ఇంటర్వ్యూ

లాస్‌క్లిప్టంబ్, జులై 8

జులై 13 న జరుగనున్న పారిస్ శాంతి చర్చల్లో "నూతన ధోరణి ఉంటుందని చెప్పడానికి ఆస్కారం ఉంది.

కాని దానికి మనం గ్యారంటీ ఇవ్వలేం" అని అధ్యక్ష సలహాదారు హెన్రీ కిసింగర్ కడీక్కడ పత్రికలవారితో అన్నారు.

"సుదీర్ఘమైన బరితైన యుద్ధానికి పరిష్కారాన్ని నిరోధిస్తున్న అంశాలపై సానుభూతి పూర్వకంగా చర్చించడానికి అమెరికా సిద్ధమని తెలిపింది" అన్నారు.

## భువే పారిస్ పయనం

టోక్యో, జులై 9

పారిస్ శాంతి చర్చలలో పాల్గొనేందుకై ఉత్తర వియత్నాం ప్రధానప్రతినిధి జువాన్ భువే నిన్న పెకింగ్ నుండి పారిస్‌వెళ్ళారు.

విమానాశ్రయంలో చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కౌగ్‌పెయోవో ఉప విదేశాంగమంత్రి హాన్ నీన్ - లంగ్ వీడ్కోలిచ్చారు.

గురువారంనాడు భువే పెకింగ్‌వచ్చారు. శుక్రవారంనాడు ప్రధాని చౌ - ఎన్ - లైతో చర్చలు జరిపారు.

## బెర్లిన్‌లో 2000 మంది ప్రదర్శన

పశ్చిమ బెర్లిన్, జులై 8

ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబు దాడులు దిగ్బంధనం తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పశ్చిమ బెర్లిన్‌లో నేడు 2000 మంది యువతీ యువకులు అమెరికా సాంస్కృతిక కేంద్రం వద్ద ప్రదర్శన జరిపారు.

2000 మంది ప్రదర్శకులను నిరోధించడానికి 1000 మంది పోలీసులు కుక్కలనూ, ప్రదర్శకులపై నీరుచిమ్మే గొట్టాలనూ పట్టుకొని సాయుధ శకటాలపై హెచ్చరించారు. అమెరికా సాంస్కృతిక భవనానికి 50 అడుగుల దూరంలో చుట్టూ ముళ్ళ తీగెలు వేశారు. అయితే ఎలాంటి సంఘటనా జరగలేదు.

అమెరికాలోనూ అమెరికా సైన్యంలోనూ నానాటికి ఉధృతమౌతున్న యుద్ధ వ్యతిరేక ఉద్యమానికి ప్రదర్శకులు సంఘీభావం ప్రకటించారు.

## జపాన్‌తో సాధారణ సంబంధాలకు చైనా సంసిద్ధత

పెకింగ్, జులై 8

జపాన్ చైనా సంబంధాలపట్ల నూతన ప్రధాని కాకుయీతనాకా అభిప్రాయాలను సరిగా తెలిపితే చైనా కూడా తగినవిధంగా దోహదగిలదనియిక్కడి అభిజ్ఞవర్గాలు నేడు తెలిపినట్లు క్యోడో వార్తాసంస్థ కథనం.

## షూమన్-చీపెంగ్‌ఫే భేటీ

ఫ్రాన్స్ విదేశాంగమంత్రి మారిస్‌షూమన్ చైనా విదేశాంగమంత్రి చీ పెంగ్ ఫే తో నేడిక్కడ యూరప్, ఆసియాలపై ప్రధానంగా చర్చలు జరిపారు. "షూమన్ మూర్కెట్‌లో బ్రిటన్ ప్రవేశం సానుకూలమైన ఎరిణామం" అని వారు భావించినట్లు ఆ న్యాయార్థసంస్థ తెలిపింది. నిన్నూ ఒప్పందంపై గూడా వారు చర్చలు జరిపారు.

## పెకింగ్ నుండి హాన్స్, ఫోర్డ్ రాక

వాషింగ్టన్ జులై 8

ప్రధాని చౌ-ఎన్-లై ఆహ్వానంపై చైనాలో 10 రోజులు పర్యటించిన హాన్స్ (డెమొక్రటిక్) ఫోర్డ్ (రిపబ్లికన్) లు నేడిక్కడ తిరిగి వచ్చారని టాస్ తెలిపింది.

ఆంధ్రూస్ విమాన స్థావరంలో దిగిన వెంటనే వారిద్దరూ అధ్యక్షుడు నిక్సన్‌తో ఫోన్‌లో తమ పర్యటన గురించి మాట్లాడారు.

# భూసంస్కరణలద్వారానే అధికోత్పత్తి సామాజిక న్యాయం సాధ్యం

## కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం సభలో శ్రీ అమృత్ నహతా ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జులై 9

ఉత్పత్తి పెరుగుదలకు, సామాజిక న్యాయంచేకూర్చడానికి భూసంస్కరణలు ప్రాతిపదిక అని కాంగ్రెసు సోషలిస్టు ఫోరం కన్వీనర్, పార్లమెంటు సభ్యులు శ్రీ అమృత్ నహతా నేడిక్కడ పేర్కొన్నారు.

ఇంటర్ మీడియట్ విద్యార్థుల పరీక్షా ఫలితాలు

పెట్టుబడిదారీ వ్యవస్థ గానీ, సోషలిస్టు వ్యవస్థ కానీ ఏ వ్యవస్థ అభివృద్ధి చెందా లన్నా భూసంస్కరణలు అత్యవసరం" అని కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం కన్వీనర్ శ్రీఅమృత్ నహతా ఉద్ఘాటించారు.

రాష్ట్ర కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం సభను ఏర్పాటు చేసింది.

భూసంస్కరణలు పేదప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి తోడ్పడుతాయని, శ్రీ నహతా అన్నారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి సభకు అధ్యక్షత వహించారు. మంత్రులు శ్రీయుతులు పి. నరసారెడ్డి, కె. ప్రభాకరరెడ్డి, మహేంద్రనాథ్, అనేక మంది శాసనసభ్య, శాసనమండలి సభ్యులు సభకు హాజరయ్యారు.

దేశ జనాభాలో అత్యధిక సంఖ్యాకులైన కష్టజీవులకు భూములు లేనందున భూపంపకం అవసరమైంది. గ్రామీణ ప్రాంత వాసులకు సామాజిక న్యాయం చేకూర్చకుండే, పేద ప్రజానీకంలో అసంతృప్తి మరింత పెరుగుతుంది. పర్యవసానంగా ఆ అసంతృప్తి బద్దలయ్యే రోజు రాకపోదు. అని శ్రీ అమృత నహతా హెచ్చరించారు.

భూసంస్కరణం మూలంగా ఉత్పత్తి తగ్గుతుందని, పరితంగా ఆహారధాన్యాల కోసం విదేశాలపై ఆధారపడవలసి వస్తుందని భూస్వామ్యవర్గాలు చేస్తున్న వితండ వాదనలను ఆయన ఖండించారు.

వారి వాదనలన్నీ తప్పని ఆచరణలో రుజువైందని ఆయన తెలిపారు.

జపాన్‌లో 2 లేక 3 హెక్టార్ల విస్తీర్ణం గల చిన్న చిన్న భూకమతాలలో ఉత్పత్తి జరుగుతున్నదని శ్రీ నహతా స్పష్టీకరించారు.

భూగరిష్ట పరిమితిలో సాగే, పట్టణ ప్రాంత భూమి ఆదాయాంపైకూడా గరిష్ట పరిమితి విధించాలంటూ భూస్వామ్యవర్గాలు చేస్తున్న వాదనలను ప్రస్తావిస్తూ భూసంస్కరణలు మౌళికమైనవని, భూసంస్కరణలు అమలులో జనాభాలో అత్యధిక సంఖ్యాకులకు ప్రయోజనం చేకూరుతుందని, పట్టణప్రాంత ఆస్తులపై పరిమితి విధింపువల్ల చాలా తక్కువ మందికి మాత్రమే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతిద్వారా సోషలిజాన్ని సాధించేందుకు క్రమేణా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.

పరోక్ష భూస్వామ్య విధానాన్ని రద్దుచేసి దున్నేవారికే భూములు ఇవ్వాలని ఆయన అన్నారు.

### బోగస్ బదలాయింపులు

1950 ప్రాంతంలో భూసంస్కరణలు అమలు జరపాలని కాంగ్రెస్‌లోచిందడం ప్రారంభించగానే, అనేకమంది భూస్వాములు విచ్చలవిడిగా తమ భూములను మోసం పద్ధతులద్వారా బదిలీలు చేయించుకున్నారని, ఉదాహరణకు తమసొంత రాష్ట్రమైనరాజస్థాన్‌లో అనేకమంది భూస్వాములు బందువులకు, పుట్టలోచే బిడ్డలకు, అబదరు పెంపుడు జంతువులకు కూడా తమ భూములను బదలాయించారని ఆయన చెప్పారు.

భూసంస్కరణం చట్టాలను గతంనుంచి అమలుపరచే విధంగా తయారు చేయాలని శ్రీ నహతా సూచించారు.

భూసంస్కరణం అమలుగూర్చి ప్రస్తావిస్తూ, అవినీతికి ప్రజాతంత్ర వ్యతిరేక పద్ధతులకూ ఆలవాలమైన ప్రస్తుత పాలనాయంత్రాంగంపై ఆధారపడితే, మనం వైఫల్యం చెందక తప్పదని ఆయన హెచ్చరించారు.

భూసంస్కరణలద్వారా ప్రయోజనాలు పొందే పేద ప్రజానీకంతోనూ, భూసంస్కరణకోసం కృషిచేస్తున్న రాజకీయపక్ష ప్రతినిధులతోనూ చట్టబద్ధమైన ప్రజాకమిటీలను ఏర్పాటు చేయాలని శ్రీ నహతా సూచించారు.

పేద ప్రజానీకంలో రేకెత్తిన ఆశలను తీర్చకపోతే గ్రామీణ ప్రాంతంలో తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు.

సంక్షేమ కార్యక్రమాలకు అవసరమైన వనరులను సమీకరించేందుకు విదేశ కంపెనీలను జాతీయం చేయాలని, దీనికి మొదటి చర్యగా పందదార, టాళి, కిరోసిన్ పరిశ్రమలను ఆహారధాన్యాల వాణిజ్యాన్ని వెంటనే జాతీయం చేయాలని ఆయనకోరారు. సామాజిక న్యాయం చేకూర్చేదిశగా ప్రమాణం చేయాలంటే అదాయాలు, ఆస్తులపై కూడా పరిమితులు విధించాలని భూసంస్కరణలు సోషలిస్టు చర్య కాదని ఆయన అన్నారు.

ఏవి ఏమైనా "ప్రజాస్వామ్య వ్యవస్థను మనం విశ్వసిస్తున్నాం. బలప్రయోగంతో ఏ సంస్కరణనూ మనం అమలు జరపం" అని ఆయన అన్నారు.

భూ సంస్కరణలను అమలుజరిపేందుకు అవసరమైన ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నదని, తత్ఫలితంగా భూ సంస్కరణల అమలును ఎవరూ నిరోధించలేని పరిస్థితి యిప్పుడు ఏర్పడిందని శ్రీ అమృత నహతా అన్నారు.

## సిరియాకు సోవియట్ సాయం

మాస్కో, జులై 9

"సిరియా సైనిక పాటవాన్ని బలోపేతం చేయడానికి, ద్విపక్ష సైనిక సహకారం కొనసాగించడానికి చర్యలు"తీసుకోవాలని సోవియట్, సిరియాలు అంగీకరించినట్లు గత రాత్రి విడుదలయిన సంయుక్త ప్రకటన తెలిపింది.

పశ్చిమాసియాలో అమెరికన్ సామ్రాజ్యవాదులు, ఇజ్రాయిల్ యూదు దురహంకారుల దూక్రమణ చర్యలను ఆ ప్రకటన తీవ్రంగా ఖండించింది.

అధ్యక్షుడు హఫీజ్ అస్సాద్ నాయకత్వాన వచ్చిన సిరియా ప్రతినిధివర్గానికి అధ్యక్షులు బోద్గోర్నీ, ప్రధాని కొసిగిన్‌లు నేడు విడ్కోలు తెలిపారు.

## పట్టణ ఖాళీస్థలాల అన్యాక్రాంతం ఆర్డినెన్సు

### తుదిరూపంతేరళ ప్రభుత్వంచే

తిరువనంతపురం, జులై 8

పట్టణ ప్రాంతాలలో రు. 1.5 లక్షల విలువకు మించిన ఖాళీ స్థలాలు అన్యాక్రాంతాలను క్రమబద్ధం చేయడానికి సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్సుకు కేరళ ప్రభుత్వం తుదిరూపం యిచ్చింది. రాష్ట్రపతి అమోదానికి ఆర్డినెన్సును త్వరలో పంపటం జరుగుతుందని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

జిల్లా కలెక్టర్ల ఆమోదంలేకుండా రు. 1.5 లక్షల విలువకు మించిన పట్టణ ప్రాంతాలలోని ఖాళీ స్థలాలను అన్యాక్రాంతంచేయటాన్ని ఈ ఆర్డినెన్సు నిషేధిస్తుంది. పట్టణ ఆస్తులపై పరిమితిని విధించటానికి ఇది మొదటి చర్యగా భావిస్తున్నారు.

## నుక్రుమాకు వేలాది ఘనా ప్రజల జోహార్లు

అక్రా, జులై 8

ఘనా మాజీ అధ్యక్షులు క్వామె నుక్రుమా భౌతిక కాయాన్ని నేడిక్కడ రాజధానిలో వేలాదిమంది ప్రజానీకం సందర్శించి జోహార్లర్పించారు.

పొరుగుదేశమైన గినీనుండి ఆయన భౌతిక కాయాన్ని నిన్న ఇక్కడికి తెచ్చారు. రెండు నెలక్రితం డుమేనియా రాజధాని బుఖారెస్టులో ఆయన మరణించారు. అనంతరం గినీరాజధాని కోనాక్రీలో ఆయన భౌతిక కాయాన్ని మాసోలియంలో భద్రపరిచారు.

ఇక్కడ నుక్రుమా భౌతికకాయానికి దేశాధిపతి గౌరవాలతో అంత్యక్రియలు చేయనున్నారు. రేపు ఆయన అవశేషాలను స్వగృహమైన క్రోపుల్‌కు తీసుకువెళ్తారు.

ఆయనను అక్రా వంపే విషయంపై ఘనా ప్రభుత్వానికీ, గినీ ప్రభుత్వాధిపతి సెకూతూరేకూ గత రెండు నెలలుగా వివాదం జరిగింది.

## పెరూ-క్యూబా దౌత్యసంబంధాలు

లిమా, జులై 8

దౌత్యసంబంధాలు పునరుద్ధరణకు పెరూ, క్యూబాలు నేడిక్కడ లంగీకరించాయి.

మెక్సికో, చిలీ అనంతరం ఫైదల్ కాస్ట్రో ప్రభుత్వాన్ని గుర్తించిన దేశం పెరూ.

## పాలస్తీనా విముక్తిసంఘటన నాయకుని దారుణహత్య

### ఇజ్రాయెల్ హస్తమున్నదని సంఘటన వెల్లడి

బీరుట్, జులై 8

పాలస్తీనా ప్రజా విముక్తి సంఘటన నాయకులు ఘస్సాన్ కనఫానిని (36 సంవత్సరాలు) బీరుట్ చేరువలో నేడు హత్య చేశారు.

ఈ హత్య వెనుక ఇజ్రాయిల్ హస్తం ఉన్నదని విముక్తి సంఘటన ప్రకటించింది.

తన భవనం వెలుపల కారులో బయల్దేరబోతుండగా బాంబు పేలి అయన, ఆయన బంధువు లామిస్ నేజమ్ (15 సంవత్సరాలు) మరణించారు.

విముక్తి సంఘటన వారపత్రిక అల్ హదాఫీస్ కనఫాని సంపాదకులు. గ్యారేజ్‌లోనే ఆయన కారు పేలిపోయింది.

హత్యకు మూలం "సామ్రాజ్యవాద యూదు దురహంకార అభివృద్ధినిరోధక శక్తులకు మేనే"నని విముక్తి సంఘటన తెలిపింది. "ప్రతీకారానికై విముక్తి సంఘటన కృతనిశ్చయంతో ప్రతిజ్ఞ తీసుకుంటుంది. ప్రతిఘోట శత్రువును వెంబడి రీవ్రమైన దెబ్బతీయడంలో సంఘటనతనశక్తిని నిరూపించుకుంటుంది ఈపాటి సమాధానం అత్యంత నిర్దాక్షిణ్యంగా అతిదాడాకరంగా ఉంటుందని చెప్తున్నాం" అని సంఘటన ప్రకటన తెలిపింది.

కనఫాని విముక్తి సంఘటన సమాచార విభాగాధిపతి పొలిట్‌బ్యూరో సభ్యులు కూడ.

## రాష్ట్రపతి శ్రీ గిరి యుగోస్లావియా పర్యటన పూర్తి

### కాబూల్ పయనం

బ్రియోని, జులై 9

భారత రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి యుగోస్లావియా పర్యటన ముగించుకొని నేటి ఉదయం కాబూల్ బయలుదేరి వెళ్ళారు

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో ప్రత్యేకులు పులా విమానాశ్రయంలో ఆయనకు వీడ్కోలు చెప్పారు.

## మెక్ గవర్నకు హంఫ్రీ సవాల్

మియామీ(ఫ్లోరిడా), జులై 8

డాక్టర్ మెక్ గవర్న్ ఇతర డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షపదవి అభ్యర్థులంతా సోమవారం రాత్రిలోగా తాము విశ్వాస పాత్రులమని ప్రతిజ్ఞ చేయాలని సెనెటర్ హ్యూబర్ట్ హంఫ్రీ నేడిక్కడ సవాల్ చేశారు.

ఎన్నికల అదర్శాలను కట్టుబడిన వ్యక్తిని తాను బలపరచగలనన్నాడు. తాను చెప్పినట్లుగా ప్రతిజ్ఞ తీసుకోని వ్యక్తి తానున్న డెమొక్రటిక్ పార్టీ సదస్సు ప్రతినిధులతో న్యాయంగా వ్యవహరించలేదనే తాను చెప్తానన్నాడు.

## జెక్‌లో భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం

ప్రాగ్, జులై 7

లోక్‌సభ స్పీకర్ శ్రీ ధిల్లాన్ నాయకత్వాన చెకోస్లావేకియాలో పర్యటిస్తున్న భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గానికి చెక్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ప్రెసీడియం సభ్యులు స్ట్రేగర్ స్వాగతం చెప్పారు

భారత-చెకోస్లావేకియా మధ్య సహకారం అభివృద్ధికి గల అవకాశాల్ని గురించి వారు చర్చించారు చెక్ ఫెడరల్ అసెంబ్లీ నాయకులతో భారత ప్రతినిధి వర్గం చర్చలు జరిపింది.

మాంటిసోరి మహిళా కళాశాల
విజయవాడ
(జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాల)
ఇంటర్‌మీడియట్, బి. ఎ. మరియు బి. కాం తరగతులకు ఈ సంవత్సరం నుండి విద్యార్థినులు చేర్చుకొనబడుదురు.
ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తులు మూడు రూపాయలు నగదుగా కాని లేక మనియార్డర్ ద్వారాగాని ప్రిన్సిపాల్‌గారి అడ్రసుకు పంపి పొందవచ్చును. హాస్టల్ వసతి కూడా కలదు. ప్రిన్సిపాల్

నిర్యాణం
నా తల్లిగారైన శ్రీమతి సుంకర అన్నపూర్ణమ్మగారు ది 6-7-72 గురువారంనాడు పరమపదించిరి. పెద్దఖర్మ ది 15-7-72 శనివారంనాడు యలమంచిలిలో నా స్వగృహమునందు జరుపబడును.
యలమంచిలి 8-7-1972 సుంకర చంద్రమౌళీశ్వరరావు

విశాలాంధ్ర నిర్వహించు
విజయవాడ అగ్నిబాధితుల పునరావాస సహాయనిధికి
చలనచిత్ర ప్రదర్శనలు
విజయవాడ — శ్రీ విజయ టాకీస్‌లో
రోజూ 3 ఆటలు ** రోజుకో ఉత్తమ చిత్రం
నేడు 10-7-72 సోమవారం
గోపాలకృష్ణా ప్రొడక్షన్స్
కథానాయకుడు
రామారావు, జయచిత్ర
రేపు 11-7-72 మంగళవారం
జగపతి ఆర్టు పిక్చర్స్
అక్కా చెల్లెలు
నాగేశ్వరరావు, జానకి

విశాలాంధ్ర

1972 జూలై 10 సోమవారం

# కేంద్ర ప్రభుత్వ రంగం పరిశ్రమల్లో ఉద్యోగాలు

ఇది రాష్ట్రీయ సంకుచితత్వంతో, దురభిమానంతో చెబుతున్నమాట కాదు; ఇప్పటికి రెండు దశాబ్దాలుగా అనునిత్యం కళ్ళెదురుగా జరుగుతున్న అన్యాయం.

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రం నెలకొల్పిన పెద్దపరిశ్రమలే అతికొద్ది: ఇస్తామన్న ఆ కొద్ది పరిశ్రమలు తీరా నెలకొల్పే సమయానికి పంపకాలకు గురై చివరకు ఒకవంతు మాత్రమే దక్కుతున్న పరిస్థితి; వాగ్దానాలు పది అయితే అమలుజరిగేది ఒకటీ అర!

ఎట్లకేలకు ఈ ఒకటీ అరా పరిశ్రమలు నెలకొల్పితే - అందులో స్థానికులకు ఉద్యోగావకాశాలు హుళక్కి.

నేడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడిన ఏ పరిశ్రమనైనా చూడండి-అందులో రాష్ట్రంలోనివారికి ఏదో సాకుతో ఏదో పేరుతో ఉద్యోగావకాశాల విషయంలో అన్యాయం జరుగని పరిశ్రమ అంటూ లేదు.

కేంద్రపరిశ్రమలలో, కార్పొరేషన్‌లలోస్థానికులకుఉద్యోగావకాశాలులేకుండాజేసే ఈఅన్యాయానికి వ్యతిరేకంగా వివిధ రాష్ట్రాలలో ఆందోళన సాగిన మీదట, పార్లమెంటులోను, శాసన సభల్లోను తీవ్ర నిరసన వ్యక్తమైన తదుపరి ఏవో కొన్ని సాంకేతిక ప్రావీణ్యం కల్గిన ఉన్నతోద్యోగాలు తప్పితే మిగిలిన వాటిలో స్థానికులకే అవకాశం ఇవ్వాలన్న అంగీకారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రావడం జరిగింది.

కాని దురదృష్ట విషయం ఏమంటే ఇరుగుపొరుగు రాష్ట్రాలలో చాలావరకు అమలు జరుగుతున్న ఈ సంప్రదాయం, ఈ ఆదేశం మన రాష్ట్ర విషయంలో ఈనాటికీ అమలు జరుగక పోవడమే!

ఇటీవల ప్రదేశ్ శాసనసభలోను, శాసనమండలిలోను ఈ అన్యాయం గురించి ప్రతిపక్షం, ప్రభుత్వ పక్షం అనే తేడా లేకుండా అన్ని పక్షాల వారు తమ ఆందోళనను మరోసారి వెలిబుచ్చారు.

ప్రశ్నోత్తరాల సమయంలోను, సావధాన తీర్మానంపై చర్చ సందర్భంలోను బైటపడిన ఒక ముఖ్య విషయం ఏమంటే ఆయా రాష్ట్రాలలోని కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలలోను, కార్పొరేషన్లలోను ఉద్యోగాల సెలెక్షన్ కమిటీలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు లేకుండానే ఈ సెలెక్షన్లు జరుగుతున్నాయి. ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ వంటి సంస్థలలోకూడా ప్రాంతీయసెలెక్షన్ కమిటీలలో మన రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ లేరట.

మరొక విచిత్ర విషయం కూడా వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎడ్రసులతో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో రిజిష్టరు చేసుకొని స్థానికులుగానే చెలామణీ అవుతూ, ఈ రాష్ట్రంలోని కోటాలలోకూడా యిరుగు పొరుగు రాష్ట్రాల వారు సెలెక్టు అవుతూండటంతో స్థానికులకు అసలే అవకాశాలు మృగ్యం అవుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఎంత మాత్రం మెలకువ వహించడం లేదనీ, తగినంత శ్రద్ధ చూపడం లేదనీ దీనిని బట్టి బోధ పడుతుంది.

కేంద్రప్రభుత్వం నెలకొల్పుతున్న పరిశ్రమలలోనే కాక బిల్లాలు, సోమానీలు మొదలైన బడా పెట్టుబడిదారులహ సగతం చేసిన పరిశ్రమలలో సైతం రాష్ట్రంలోని వారికి ఉద్యోగావకాశాలు సరిగా కల్పించబడటం లేదు. మామూలు ఉద్యోగాలలోను, కొద్ది నైపుణ్యం అవసరమైన పనులలోను కూడా తమ ప్రాంతాలవారిని దిగుమతిచేసి కార్మికులలో ప్రాంతీయ విభేదాలను సృష్టించి, విభజించి పాలించే పద్ధతిని ఈ పెట్టుబడిదారులు అనుసరిస్తున్నారు. ఈ విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీ అవసరం.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వంటి భారీ పరిశ్రమల స్థాపనకు ఇప్పటినుండి ఇంజనీయర్ల శిక్షణ ప్రారంభం కానున్న సందర్భంలో రాష్ట్రప్రభుత్వం ఎంతో మెలకువను ప్రదర్శించవలసిన అవసరం, మన రాష్ట్ర ప్రజలకు మన రాష్ట్రంలోనే అన్యాయం జరుగకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## కొత్త సిగ్నల్ ఫ్లోరైడ్ టూత్‌పేస్టు

విజయవాడ, జూలై 8

హిందూస్థాన్ లివర్ కంపెనీవారి కొత్త సిగ్నల్ (ఫ్లోరైడ్‌తో) టూత్‌పేస్టు కేరళ, తమిళనాడు, మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లో విడుదల చేయబడింది.

టూత్ పేస్టులో ఫ్లోరైడ్ చేర్చిన 33 శాతం దంతక్షయాన్ని నిరోధించగలదని, జర్మనీలో జరిపిన పరిశోధనలద్వారా తేలిందని, కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్ శ్రీ ఎస్. ఎ. ఖాన్ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

కొత్త సిగ్నల్‌లో గల ఎస్-14 అను కొత్త పదార్థము నోటిదుర్వాసనను 91 శాతంవరకు తగ్గించినట్లు పరిశోధనలో తేలిందని తెలియజేశారు.

భారతదేశములోని ఏ ఇతర టూత్‌పేస్టుల్లోనూ లేని ప్రత్యేకత కొత్త సిగ్నల్ టూత్‌పేస్టులో వున్నదని తెలిపారు.

రెండు సంవత్సరాల క్రితం ఈ టూత్‌పేస్టును ప్రయోగాత్మకంగా బెంగళూరులో ప్రవేశపెట్టినట్లు, అక్కడ మంచిఫలితాలను పొందినట్లు తెలియజేశారు.

పాత సిగ్నల్ టూత్‌పేస్టు స్థానే కొత్త సిగ్నల్ ఫ్లోరైడ్ టూత్‌పేస్టును ప్రవేశ పెట్టినట్లు, ధరలో ఏమీ మార్పులేనట్లు తెలిపారు.

## అజంతా హోటల్ కార్మికుల సమ్మె

నెల్లూరులో

నెల్లూరు, జులై 7

స్థానిక అజంతా హోటల్ కార్మికులు నేటి ఉదయం నుండి సమ్మె చేస్తున్నారు. పి. వి. నారాయణ అనే కార్మికునికి సంబంధించిన విదాఫాన్ని పరిష్కరించాలని, బోనస్ యివ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. హోటల్ కార్మికులంతా సమ్మెలో పాల్గొన్నారు.

సమస్యా పరిష్కారానికి యాజమాన్యం ముందుకురావటేదు.

# పరీక్షా ఫలితాలు

(8 వ పేజీ తరువాయి)

58 59 61 64 75 360 61 63 66 91 417 91 93 96 504 32 34 61 70 601 46 53 82 708 34 44 49 71 72 807 54 86 87 88 91 912 24 82 87 89

51001 13 41 43 54 58 60 65 68 102 03 04 05 07 10 12 14 16 40 41 43 46 62 66 67 69 70 76 83 94 210 13 14 15 46 48 52 77 81 85 85-ఎ 94 98 311 28 30 36-ఎ 37 39 43 48 51 53 75 91 82 428 30-ఎ 34 53 58 59 60 65 67 74 77 526 27 28 29 40 41 52 55 68-ఎ 90 605-ఎ 35 38 39 42 45

పార్టు II

42625 27 28 30 37 39 టు 42 47 49 51 52 55 56 61 62 64 70 72 74 75 78 87 91 96 700 20 24 25 26 27 33 41 44 టు 49 58 60 66 73 87 88 93 97 805 16 19 21 23 26 టు 29 36 43 44 47 48 58 60 61 64 74 76 77 78 80 81 82 84 85 98 921 40 45 54 55 56 57 58 61 65 74 75 76 82 97 99

43000 01 02 03 12 20 25 31 33 37 39 40 టు 43 45 46 64 90 92-ఎ 109 17 26 28 టు 30 33 43 54 60 62 64 టు 66 71 73 85 204 08 18 26 27 29 32 33 35 39 42 43 టు 46 51 52 55 57 61 63 66 67 79 84 90 300 01 టు 03 05 09 17 20 22 26 45 47 49 50 52 57 టు 61 65 66 68 74 75 81 86 90 433 38 45 56 57 60 61 టు 69 71 72 76 టు 78 80 టు 82 84 టు 87 96 99 500 06 23 52 53 80 89 91 92 97 99 600 01 05 07 13 16 24 47 48 49 713 36 38 57 84 86 92 95 97 99 800 01 06 09 11 17 21-ఎ 24 26 28 29 33 35 67 68 72 74 76 78 79 82 88 904 10 17 18 23 24 27 28 34 40 41 43 47 61 63 87 92

44018 24 26 43 46 60 62 65 66 70 74 78 టు 81 86 92 94 95 99 103 04 09 22 28

48662 74 82 86 97 704 13 31 802 03 09 10 11 18 28 48 49 టు 52 96 936 52 53 54 59 961

49002 05 10 18 22 23 24 29 49 70 72 83 272 361 93 416 29 30 71 533 47 77 96 97 620 22 40 44ఎ 80 717 20 23 33 36 41 44 69 71ఎ 805 07 09 29 42 63 64 65 916 77 80

50018 52 73 80 86 99 108 18 29 77 88 228 44 45 47 48 52 55 58 59 టు 61 64 360 61 91 93 417 37 39 40 63 89 93 టు 96 503ఎ 34 616 18 82 92 708 40 44 49 61 62 71 83 84 89 807 09 54 86 టు 89 92 97 910 25 74 87

51048 71 75 102 03 04 05 07 10 14 15 41 69 75 76 83 89 92 231 47 48 51-ఎ 69 77 78 82 85 85-ఎ 310 12 23 25 37 39 40 52 70 99 403 25 27 28 30 34 36 65 526 27 28 29 40 41 51 53 76 638 55 57

పార్టు III

42639 40 41 61 62 75 724 33 58 60 73 89 97 805 74 76 78

43037 81 103 24 30 45 58 74 85 208 29 45 96 300 02 03 05 07 20 22 26 42 47 49 50 53 64 66 68 70 71 73 74 75 77 80 86 90 432 33 60 87 88 585 645 93 781 82 85 86 835 63 947 87

44066 70 79 80 86 99 104 20

48896 936 52 53 54 59

49131 471 622 80 805 07 09 42 64 65 95

50018 228 393 437 39 40 48 70 89 94 503-ఎ 616 92 761 910 74

51310 551 76

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు నిలుపుదల చేయడమైనది.

276 461 609 49 53 84 715 16 1125 72 84 1325 46 53 85 1693 1936 98 2016 21 64 3431 534 56 63 67 779 4321 548 679 80 85 707 08 09 13 19 5371 412 6228 35 38 6400 49 66 520 48 610 70 72 732 45 52 962 75 7081 214 377 79 469 822 902 41 113 258 442 79 549 10161 68 347 687 704 827 90 909 11018 117 341 549 81 82 90 642 13897 14219 329 99 456 95 517 646 64 767 16265 284 501 02 901 17 23 27 42 18327 41 19210 25 421 573 879 21254 22436 52 24239 57 33840 44188 212 494 45246 845ఎ 46562 728 805 47904 48134

405 1152 2706 53 43 44 598 99 675 76 77 754 55 59 61 63 64 65 66 8223 8847 9479 10776 77 10778 79 80 85 86 14044 664 17254 55 19422 738 24336 25693 706 58 820 26242 60 62 80 81 30506 37104 17 39951 40515 42715 44378 46728 45847 46651

6941 42 44402 03 45980 48478

20822 23 24 34 36 37 39 40 41 20842

అగ్నిబాధితుల సహాయార్థం

# "విశాలాంధ్ర" కృషి ప్రశంసనీయమైంది

## ఫిలిం ప్రదర్శనలను ప్రారంభిస్తూ ప్రఖ్యాత సినీనటి శ్రీమతి జమున ప్రసంగం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జులై 8

విజయవాడలో జరిగిన భయంకర అగ్ని ప్రమాదాలవల్ల నిరాశ్రయులైన పేద ప్రజల సహాయార్థమై నిధిని సేకరించుటకై విశాలాంధ్ర పత్రిక వారు నిర్వహించుచున్న మహత్తర కార్యక్రమం ప్రశంసనీయమైనదని నేడిక్కడ విజయవాడలో అగ్నిబాధితుల సహాయార్థ పై ప్రారంభించిన ఫిలిం ప్రదర్శనలకు ప్రారంభోత్సవం జరుపుతూ ప్రఖ్యాత సినిమా 'నటి శ్రీమతి జమున రమణారావు అన్నారు.

విజయవాడ అగ్నిబాధితుల సహాయార్థం నిధి సేకరణకై విజయటాకీస్‌లో వారం రోజులపాటు ఫిలిం ప్రదర్శనలను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శి శ్రీ పొన్నం వీరరాఘవయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ వీరరాఘవయ్య ప్రసంగిస్తూ అగ్ని ప్రమాదాలవల్ల పట్టణంలో దాదాపు 6,200 కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారని, తరచు అగ్ని ప్రమాదాలను గురించి విధంగా ఇళ్ళనునిర్మించాల్సిన అవసరం వుందన్నారు.

సభా ప్రారంభంలో విశాలాంధ్ర జనరల్ మేనేజర్ శ్రీ టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ చరిత్రలో కనీవినీ ఎరుగని నష్టం, అగ్ని ప్రమాదాల వల్ల సంభవించిందని, అనేక ప్రజాహిత సంస్థలు, ప్రభుత్వమూ సహాయ కార్యక్రమాలను నిర్వహించుకున్నప్పటికి, జరిగిన నష్టానికి ఇది సరిపోదు గనుక విశాలాంధ్ర మరిం సహాయ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి, విశాలాంధ్ర పత్రిక సంయుక్తంగా నిధిని సేకరించడం జరుగుతున్నదని అన్నారు.

దాదాపు 10 వేల మంది స్త్రీ, పురుషులను కలుసుకొని అగ్నిబాధితులకు 6 వేలకు పైగా బట్టలు సేకరించడం జరిగిందని, ఇంటింటికి తిరిగి దాదాపు 40 బస్తాం దియ్యం, రు. 23 వేలకుపైగా విరాళాలను కార్యకర్తలు సేకరించారని తెలిపారు.

ఈ ఫిలిం ప్రదర్శన జయప్రదంజేసి అగ్ని బాధితులకు సహాయ పడాలని కోరారు.

శ్రీమతి జమునా రమణారావు ప్రసంగిస్తూ ఈ సంవత్సరం మద్రాస్‌లో రూడా ఎండలు విపరీతంగా వున్నాయనీ విజయవాడలో జరిగిన అగ్నిప్రమాదాల విషయం పత్రికల్లో చూచి బాధపడ్డామనీ ప్రత్యక్షంగా అనుభవించిన ఎజయవాడ ప్రజలు ఎంతబాధ పడ్డారో వూహించలేను అని అన్నారు.

తిరిగి అగ్నిప్రమాదాలు జరక్కుండా, ప్రజలు నివసించే మురికివాడలలో పలు అంతస్తుల భవనాలను నిర్మించడం అవసరం అన్నారు.

అగ్నిబాధితులకు సహాయ పడేందుకు విశాలాంధ్ర చేపట్టిన మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించడానికి సంతోషిస్తున్నానన్నారు.

ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలిందిగా విజ్ఞప్తి చేశారు.

సభకు శ్రీపతి జమున భర్త శ్రీ రమణారావు హాజరయ్యారు.

విశాలాంధ్ర ఉప సంపాదకులు శ్రీ శంకరయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

## కాళిగంగ నదిలో బోటు మునక

ఢాకా, జూలై 9

ఇక్కడికి 80 కిలోమీటర్ల దూరంలో వున్న కాళిగంగ నదిలో నిన్న ఒక బోటు మునిగి 30 మంది నీటిలో కొట్టుకపోయారని తెలియవచ్చింది.

## పంచాయతీరాజ్ నుంచి విద్యాశాఖను విడగొట్టాలి

శాసన మండలిలో డిమాండ్

హైదరాబాద్, జులై 8

విద్యను పంచాయతీ రాజ్‌నుంచి వేరు చేయాలని పలువురు ప్రతిపక్ష సభ్యులు యీ రోజు శాసనమండలిలో డిమాండ్ చేశారు.

జిల్లాపరిషత్తులలో పంచాయతీ సమితిలలో ఉపాధ్యాయులను మూకుమ్మడి బదిలీ చేస్తున్నారన్న అంశంపై శాసనమండలిలో జరిగిన చర్చలో పాల్గొంటూ పలువురు సభ్యులు పై విధంగా కోరారు.

మార్క్సిస్టు సభ్యులు శ్రీ జి. బాసవయ్య చర్చలో పాల్గొంటూ ఉపాధ్యాయులను విద్యక్షణ రహితంగా బదిలీలు చేస్తున్నారన్నారు.

ఉపాధ్యాయులను పంచాయతీలో న్యూనతపరుస్తున్నారు. ఉపాధ్యాయులను వాడపట్టిన గ్రామాలలో పుంచరూదు. విద్యను, పంచాయతీరాజ్ నుండి వేరు చేయాలని ఉపాధ్యాయులు అమితంగా రాజకీయాలలో ప్రవేశించరాదని ఆయన కోరారు.

అంతకు ముందు చర్చను ప్రారంభించిన శ్రీ యస్. టి. పి. వి. కూర్మాచార్యులు మాట్లాడుతూ జిల్లాపరిషత్‌లలోను, పంచాయతీ సమితులలోను ఉపాధ్యాయులను రాజకీయ పాచికలుగా వినియోగించుకున్నారన్నారు అర్హతలు వున్న ఉపాధ్యాయులను పర్మనెంట్‌గా ఉద్యోగాలలోకి తీసుకోవాలని కోరారు.

శ్రీ యస్. రామకృష్ణయ్య ప్రసంగిస్తూ చట్టబద్ధ విద్యాబోర్డు కావాలని కోరారు ఉపాధ్యాయులను విద్యను చెప్పడానికే వినియోగించాలని ఎన్నికలకు, జనాభాలెక్కల సేకరణకు వినియోగించరాదని ఆ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీయుతులు కె. కోదేశ్వరరావు, కె. సూర్యప్రకాశరావు, సి. భుజంగరావు, డి, యస్ పి. రెడ్డి, సుబ్బారెడ్డి డి. రాజగోపాలనాయుడు ప్రభృతులు కూడ చర్చలో పాల్గొన్నారు.

చర్చకు సమాధానమిస్తూ పంచాయతీరాజ్ మంత్రి శ్రీతి హయగ్రీవచారి ఉపాధ్యాయులు రాజకీయాలలో ప్రవేశించకుండా నిరోధించలేం. బదిలీలు చేసేటప్పుడు సాధ్యమయిన మేరకు భార్యా భర్తలను చేరు చేయరని ప్రమోషన్ వచ్చినప్పుడు ఎప్పుడైనాకొంత కాలంపాటు బదిలీ చేస్తారు అని అన్నారు.

ఉపాధ్యాయులకు ఎక్కడైన అన్యాయం జరిగితే తప్పని సరిగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. రేపు మధ్యకాలంలో జరిగిన ఉపాధ్యాయుల బదిలీలను తెలంగాణా ప్రాంతంలో నిలుపుదల చేయడం జరిగింది. ఆంధ్ర ప్రాంతంలో 178 బదిలీలకు 176 కుస్తే ఇవ్వడం జరిగిందని ఆయన తన సమాధానాన్ని ముగించారు.

## కేరళ హైకోర్టు ఎదుట కమ్యూనిస్టు పార్టీ ప్రదర్శన

కొచ్చిన్, జూలై 7

కేరళ ప్రయివేటు అడపుల స్వాధీనం చట్టాన్ని కొట్టివేసిన కేరళ హైకోర్టు చర్యపై నిరసనగా 300 మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, కర్షకసంఘ కార్యకర్తలు హైకోర్టు గేటు ముందు నిరసన ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనకు శాసన సభ్యులు శ్రీ ఇ.గోపాలకృష్ణమేనన్ నాయకత్వం వహించారు.

## 10వ తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు గడువు

హైదరాబాద్, జూలై 7

అక్టోబరులో జరగనున్న యస్. యస్. సి (10వ తరగతి) పరీక్షకు హాజరు కాదలచిన విద్యార్థులు పరీక్ష ఫీజులను చెల్లించుటకు చివరి తేదీ జులై 31

పది రూపాయల పెనాల్టీతో ఆగస్టు 26 వరకు అప్లికేషన్లు స్వీకరించబడతాయి.

హెచ్యూర్ సెకండరీ మల్టీ పర్పస్ పరీక్షల ఫీజు చెల్లించుటకు చివరితేదీ జులై 31. రెండు రూపాయల పెనాల్టీతో ఆగస్టు 30 వరకు అప్లికేషన్లు స్వీకరించబడతాయి.

## ఖమ్మంలో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం

హైదరాబాద్, జులై 8

ఆంధ్రప్రదేశ్‌లోని ఖమ్మం జిల్లాలో రేపు నెలఆఖరులో ఒక కోటిరూపాయలతో వ్యవసాయ క్షేత్రాన్ని ప్రారంభించడం జరుగుతుందనికేంద్ర వ్యవసాయక్షేత్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ నేడిక్కడ విలేకరులతో అన్నారు.

2000 హెక్టారలతో వ్యవసాయ క్షేత్రం ప్రారంభింపబడుతుందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ఇలాంటి వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేయబోవడం ఇదే మొదలని శ్రీకృష్ణ చెప్పారు

అయితే వ్యవసాయ క్షేత్రానికి అవసరమయ్యే భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా ఇస్తుందా? లేదా? అన్న విషయమై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆయన అన్నారు.

దేశంలో ఉన్న మిగతా 11 వ్యవసాయ క్షేత్రాల్లో లాగే, ఈ వ్యవసాయ క్షేత్రంలో కూడా అధిక దిగుబడి విత్తనాలు ఉత్పత్తి అవుతాయని, భారత్ వ్యవసాయ, పరిశోధన సంస్థతోనూ, దేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలతో ఖమ్మంలో ప్రారంభించబోయే వ్యవసాయ క్షేత్రం సంబంధాలు కలిగి వుంటుందని ఆయన చెప్పారు.

# కేరళలో ప్రైవేట్ కాలేజీల స్వాధీనానికి చట్టం

## రాష్ట్రమంత్రివర్గం నిర్ణయం

తిరువనంతపురం, జూలై 8

కాలేజీలను తిరిగి తెరిచేందుకు మేనేజ్‌మెంట్లు నిరాకరించటంతో ప్రైవేట్ కాలేజీలను తాత్కాలిక స్వాధీనం చేసుకునేందుకు ఉద్దేశించిన చట్టాన్ని తీసుకురావాలని కేరళ మంత్రివర్గం నేడు నిర్ణయించింది

ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలలో ఏజులు ఒకేవిధంగా వుండాలన్న కేరళ ప్రభుత్వ ఉత్తర్వుకు నిరసనగా కాలేజీలను తిరిగి తెరిచేదిలేదని మేనేజ్‌మెంట్లు ప్రకటించినదృష్ట్యా మంత్రివర్గంపై నిర్ణయం చేసింది.

చట్టం ముసాయిదాను రూపొందించటం పూర్తయిందని మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షత వహించిన హోం మంత్రి శ్రీకరుణాకరన్ పత్రికా విలేకరులకు తెలియచేశారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ విదేశాలలో వున్నందుకు శ్రీ కరుణాకరన్ మంత్రివర్గ సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నారు.

మామూలుగానడిచే కాలేజీలలో విద్య వద్దతి ప్రవేశ పెట్టడం, జూనియర్ కాలేజీల స్థాయి పెంచటం, ప్రైవేట్‌గా విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు అనుమతి యివ్వటం మొదలయిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కూడ మంత్రివర్గం నిర్ణయించిందని శ్రీ కరుణాకరన్ అన్నారు

విద్యల వద్దతిని ప్రవేశ పెట్టటం, కాలేజీల స్థాయిని పెంచటం సాధ్యం కాని ప్రతిచోట కొత్త కాలేజీలను తెరవటం జరుగుతుందని మంత్రి అన్నారు యూనివర్సిటీతో యీ విషయమై ప్రభుత్వం సంప్రతిస్తుంది

ప్రైవేట్ మేనేజ్‌మెంట్లపై ప్రభుత్వానికి చిన్న చూపులేనప్పటికీ గ్రాంటును పంచకుండ జీతాలను ఒకే విధంగా చేయాలనే దృఢ నిర్ణయానికి ప్రభుత్వం కట్టుబడి వుంటుందని శ్రీ కరుణాకరన్ చెప్పారు. ప్రభుత్వ నిర్ణయానికి కొన్ని మేనేజ్‌మెంట్లు కుల, మతతత్వ రంగును పులమటంపట్ల విచారాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోవున్న మొత్తం 105 ప్రైవేట్ కాలేజీలలో 27 తిరిగి తెరవబడ్డాయి. జూలై 10 నాటికి మరో 10 తెరవబడతాయి. ప్రభుత్వం చట్టబద్ధ చర్యలు తీసుకోక ముందే సోమవారం నాటికి మేనేజ్‌మెంట్లు కాలేజీలు తెరవాలని కోరారు.

## ఆర్డినెన్సు జారీకై నిర్ణయం

తిరువనంతపురం, జూలై 8

మైనారిటీ వర్గాలకు చెందినట్టి ప్రయివేటు కళాశాలలను తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవటానికి ఆర్డినెన్సును తీసుకరావాలని కేరళ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ ఆర్డినెన్సును ముందుగా రాష్ట్రపతి ఆమోదానికి పంపాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## కుటుంబం నిర్వచనం

శ్రీ సుబ్రహ్మణ్యం సమర్థన

న్యూఢిల్లీ, జూలై 8

కుటుంబమనగా భార్యా, భర్త ముగ్గురు మైనర్ లేదా మేజర్ బిడ్డలని ఆ సంస్కరణల కమిటీ యిచ్చిన నిర్వచనాన్ని ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు గట్టిగా బలపరిచారు.

కుటుంబమనగా భార్యా, భర్త ముగ్గురు మైనర్ బిడ్డలని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక, కేంద్ర భూసంస్కరణల కమిటీ నిర్వచించిందనీ, అయితే అన్ని మతాలవారికి ఒకే విధంగా భూసంస్కరణల చట్టం వర్తింపచేయడానికి కాంగ్రెస్‌పార్టీ నియమించిన కమిటీ పై నిర్వచనాన్ని సవరించవలసి వచ్చింద నిఅయిన అన్నారు.

హిందూ చట్టం ప్రకారం బిడ్డ మేజర్ అవగానే వారసత్వంగా లభించే ఆస్తిని పంచుకొని వేరు పడడానికి అర్హుడనీ కానీ ముస్లిం, క్రైస్తవులలో కుటుంబ యజమాని చనిపోయిన తరువాతనే మేజర్ బిడ్డలు ఆస్తిని పొందడానికి అర్హులని ఆయన అన్నారు.

మేజర్ బిడ్డ తన ఆస్తిని పంచుకొని వేరుగా వున్నచో అతని ఆస్తి తనతండ్రి ఆస్తిలో కలిపి గరిష్ట పరిమితి విధించరనీ, మేజర్ అయి కూడా ఉమ్మడి కుటుంబంలో సభ్యుడుగా వున్నచో ప్రతిపాదనలోవున్న గరిష్ట పరిమితి వర్తిస్తుందని ఆయన అన్నారు.

## పోలెండ్ నాయకులతో స్వరణ్ సింగ్ చర్చలు ముగింపు

వార్సా, జులై 8

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేటిక్కడ పోలెండ్ నాయకులతో చర్చలు ముగించారు.

అనేకఅంశాలపైద్విధపక్షవతినిధులమధ్య ఏకీభావం కుదిరిందని, భారత - పోలెండ్ ప్రతినిధులు పేర్కొంటారు.

శ్రీ స్వరణ్‌సింగ్ నేటి ఉదయం పోలెండ్ విదేశాంగ మంత్రి స్టెఫెన్‌తో అంతర్జాతీయ సమస్యలపై చర్చించారు.

## పెట్రోల్, గాసోలిన్‌కు ఎక్కువధర వసూలు

హైదరాబాద్, జులై 8

జంటనగరాలతో పెట్రోలు, గ్యాసోలిన్ డీలర్లు లీటర్‌కు రెండు పైసలు అదనంగా వసూలు చేస్తున్నమాట వాస్తవమేనని, అయితే యీ విషయంలో ప్రభుత్వం సహకరించాలని ఆర్థిక మంత్రి శ్రీ అవగాని భగవంతరావు ఒక సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ అన్నారు.

ఈ డీలర్ల దర్యాప్తు అరికట్టడానికి రాష్ట్రంలో ఎలాంటి చట్టం లేదని ఆయన చెప్పారు.

ఆర్థికమంత్రి పరిస్థితి తీవ్రతను గమనించినట్లుగా లేదని, డీలర్లు అక్రమ చర్యకు యీ సమాధానం ఇవ్వడంద్వారా ఎక్కువ అవకాశం కల్పించారని శ్రీ నారాయణరెడ్డి అన్నారు

డీలర్లు 9 లక్షల దాకా వసూలు చేస్తే ప్రభుత్వం ఎమి చేసినట్లు అని శ్రీకృష్ణ (కమ్యూనిస్టు) ప్రశ్నించగా మంత్రి మౌనం వహించారు

## తమిళనాడు ప్రభుత్వానికి అల్టిమేటమ్

వ్యవసాయదారుల కార్యాచరణ కమిటీచే

మద్రాసు, జులై 8

వారం రోజులలోగా తమ కోర్కెలపరిష్కారానికి చర్యలు తీసుకొనకపోతే సహాయ నిరాకరణ వుద్యమాన్ని ప్రారంభించటం జరుగుతుందని తమిళనాడు ప్రభుత్వానికి వ్యవసాయదారుల కార్యాచరణ కమిటీ నేడు అల్టిమేటమ్‌ను జారీ చేసింది.

ఈ నెల 5 వ తేదీన రాష్ట్ర వ్యాపిత బంద్ సందర్భంగా పోలీసులు జరిపినకాల్పులపై న్యాయ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ విచారణను బహిష్కరించాలని కార్యాచరణ కమిటీ నిర్ణయించింది.

జులై 5 వ తేదీ జరిగిన ఘటనలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి లేదా పూర్వపు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిచే సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసింది.

ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా వున్నామని, అయితే చర్చలకు ప్రభుత్వం ఆహ్వానించాలని కార్యాచరణ కమిటీ స్పష్టం చేసింది.

ప్రభుత్వం తమ ప్రతినిధులతో చర్చలు జరపాలని భావించినట్లయితే, అరెస్టు చేసిన వారందరిని బేషరతుగా విడుదల చేయాలని కేసులను ఉపసంహరించాలని కమిటీ తెలిపింది.

పోలీసు కాల్పులలో మృతుల కుటుంబాలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని కమిటీ మరో తీర్మానంలో స్పష్టం చేసింది,

సైన్యాం రావింపువల్ల పరిస్థితి మెరుగుపడలేదని, కార్యాచరణ కమిటీతో చర్చలు జరిపేందుకు ముఖ్యమంత్రి తిరస్కరించటమే ఈ ఆందోళనకు కారణమని తెలిపింది.

సమావేశం అనంతరం తమిళనాడు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కల్యాణ సుందరం కమిటీ నిర్ణయాలను పత్రికల వారికి వివరించారు.

ఫార్వర్డు బ్లాక్ నాయకులు శ్రీ మూకయ్య తేవర్‌గాని, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు శ్రీ జి బావూగాని, చర్చలకు కమిటీ ప్రతినిధులను ముఖ్యమంత్రి ఆహ్వానించినిటు తెలపలేదని ఆయన చెప్పారు ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసేందుకు మాము ఎదురుచూస్తున్నామని వారు తెలిపినట్లు శ్రీ కల్యాణసుందరం చెప్పారు.

బంద్ సందర్భంగా ప్రతిపక్ష పార్టీలు, రైతులు దౌర్జన్యకాండకు దిగారనే బదనను ఇతర రాష్ట్రాల ప్రజలలో కల్పించేందుకు మాత్రమే కేంద్ర రిజర్వు పోలీసులను, సైన్యాన్ని రంగంలోకిదించటం జరిగిందని ఒక తీర్మానంలో కమిటీ పేర్కొంది. బంద్‌ను విఫలం చేసేందుకు పోలీసు బలగాన్ని డి యం కె ప్రభుత్వం వినియోగించక పోయినట్లయితే బంద్ శాంతియుతంగా జరిగేదనీ, కాల్పులు నివారింపబడి వుండేవని అన్నారు.

కమిటీ కన్వీనర్ శ్రీ నారాయణస్వామి రేపటినుంచి ప్రారంభిందనున్న నిరవధిక నిరాహార దీక్షను వాయిదా వేయవలసిందిగా కోరటం జరిగిందని శ్రీ కల్యాణసుందరం తెలిపారు ఏకెటింగుతో సహా అందోళనను వారం రోజులపాటు వాయిదా వేయటం జరుగుతుందన్నారు.

బంద్ రోజున పోలీసు కాల్పులలో మరణించిన వారికి కమిటీ 

# 1972 ఏప్రిల్ ఇంటర్ మీడియెట్ పబ్లిక్ పరీక్షా ఫలితాలు

ఆంధ్రప్రదేశ్‌లో 1972 ఏప్రిల్ మాసంలో జరిగిన ఇంటర్ మీడియెట్ పబ్లిక్ పరీక్షలలో ఈ దిగువ రిజిస్టర్ నంబరుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

## ఆంధ్రప్రాంతం

### ఫస్టు డివిజన్

66 68 132 298 398 418 526 37 600 36 934.

1087 246 52 364 406 78 517 21 28 42 49 56 64 828 916

2157 60 79 207 24 40 59 70 84 553 54 58 72 618 48 729 48 92 807

3034 35 43 49 277 456 634 41 46 784 814 27 42 44 942 50 57

4095 105 33 40 44 64 65 67 90 208 10 545 635 757 59 865 75 82 86 919 21 28

5071 202 13 17 20 49 66 426 28 32 35 36 38 43 46 50 53 56 57 58 61 64 టు 68 70 72 76 77 91 92 93 95 96 98 513 17 43 48 897 902 14 20 77

6131 34 51 55 78 303 04 05 13 15 545 47 71 88 89 767 88 90 97 836 84 952 90

7189 95 203 04 22 38 54 69 502 11 16 20 21 22 27 48 55 60 61 68 76 78 82 83 86 690 710 39 45 804 988 95

8138 48 50 79 306 26 37 582 678 80 93 953

9028 238 41 46 49 52 53 54 56 57 60 61 62 63 64 67 68 69 70 71 72 75 81 83 86 87 94 95 96 98 99 303 04 05 06 07 08 09 టు 14 16 19 21 22 24 25 టు 28 30 32 టు 38 43 46 49 52 57 58 65 69 నుండి 72 74 81 86 88 90 92 నుండి 95 98 400 01 07 09 10 11 13 15 16 17 20 21 24 25 26 29 36 39 41 43 45 నుండి 50 52 53 55 57 58 59 62 64 66 76 78 80 638 50 52 53 55 68 72 87 88 91 96 99 708 09 12 19 77 81 నుండి 84 86 88 93

10008 12 23 24 25 106 27 286 373 543 50 54 67 81 86 625 26 754 896 912 29 30 35 49 65

11121 23 28 38 43 50 62 71 78 83 89 94 201 326 58 59 492 512 53 871 83 992

12017 29 44 51 52 61 322 24 63 549 60 70 83 84 85 91 94 615 31 32 47 53 706 61 70 817 36

13072 86 125 30 50 76 80 88 99 389 92 96 413 32 68 527 51 53 57 76 84 85 757 894 905 12 25 32

14113 19 37 43 45 50 61 72 96 211 626 29 40 48 54 91 99 750 938 43 44 46 57

15094 223 28 342 478 95 636 43 868 71 74 75 79 80 942 54 59

16122 53 59 276 371 89 90 93 616 861 62 67 69 70 72 76 95 965 69 86

17129 31 89 292 491 531 756 820 954 81 82

18030 32 57 80 158 469 77 78 79 82 509 11 87 882 930 37

19070 275 370 71 73 621

20000 229 374 652 897 99 901 14 81 86

21231 65 418 31 516 21 606 31 902 76 79

22037 96 233 551 638 47 722 99

23084 107 286 305 410 15 16 53 56 538 664 828 982 85 98

24034 45 68 72 127 200 16 30 634 40 97 752 54 65

25021 234 45 52 60

### ద్వితీయ డివిజన్

7 9 11 12 16 19 21 22 24 46 55 61 74 85 91 97 123 24 25 33 36 37 46 56 65 243 90 300 01 05 09 18 27 34 36 52 62 68 82 417 72 75 511 15 16 18 20 32 33 34 35 55 73 75 77 88 96 97 614 24 28 710 840 907 10 11 13 14 19 33 90 95 98 99

1000 24 54 74 88 102 76 249 51 54 375 93 94 95 418 40 42 50 52 53 61 67 69 87 93 506 10 11 12 29 34 35 53 55 59 66 74 75 633 727 91 817 23 24 29 31 33 36 64 77 79 84 93 911 26 49 69 74

2054 98 155 62 64 65 66 70 71 72 81 90 91 96 201 03 05 06 09 10 15 18 21 26 29 30 41 44 61 69 86 94 311 16 57 67 70 72 74 85 86 87 411 18 20 27 30 34 41 47 48 72 510 27 55 56 60 63 69 77 82 84 600 19 24 33 34 36 38 39 50 716 18 24 25 30 49 50 55 59 60 66 67 69 71 75 78 79 84 88 89 93 94 95 800 09 14 16 49 65 75 940

3002 03 04 05 06 08 10 12 13 19 23 25 32 33 36 37 39 40 41 42 44 45 46 47 48 50 52 54 57 59 61 62 63 128 220 21 40 79 80 91 94 99 301 02 27 31 38 40 42 47 80 96 418 23 54 57 59 65 80 541 44 90 91 94 606 25 32 49 93 711 48 83 85 88 91 95 96 802 04 05 13 28 29 33 38 43 49 60 66 86 96 928 35 52 61 77 78 84 86 87 88 91

4003 04 14 21 42 44 78 97 98 136 37 43 51 56 86 92 95 207 13 45 75 95 334 60 74 401 43 514 21 28 39 46 51 605 19 21 55 56 727 32 34 42 60 63 65 70 78 822 32 61 67 69 71 79 83 87 900 04 11 13 14 20 23 25 26 27 30 34 35 42 43 45 51 64 66 81 85 93 96

5003 04 12 28 38 42 50 57 89 90 91 94 104 92 95 206 07 15 16 21 26 27 28 30 33 34 42 48 55 57 53 63 69 330 80 82 429 30 31 33 34 40 41 42 45 47 48 49 51 52 54 60 63 73 75 78 టు 82 84 87 89 90 94 97 506 08 09 12 15 19 20 21 23 30 32 36 39 41 47 52 57 63 65 66 68 69 86 87 88 90 92 93 95 96 600 04 05 06 25 51 62 63 66 72 73 74 79 టు 83 92 95 704 28 29 33 43 807 09 15 89 90 92 93 94 96 98 901 07 08 11 17 39 61 62 64 69 72 73

6001 19 34 80 133 40 41 72 79 212 21 82 88 306 10 19 62 88 404 05 08 39 507 12 17 31 33 35 86 618 50 704 65 72 75 77 82 803 09 13 27 32 38 39 57 60 70 71 75 77 78 82 88 900 02 03 12 25 38 54 72 76 77 78 80 81 92 94 99

7016 31 64 74 75 83 88 93 170 74 82 84 88 90 211 15 17 20 24 29 43 50 53 62 66 67 68 70 72 74 75 87 94 303 13 18 27 30 47 51 97 410 99 503 06 10 12 15 17 18 24 28 29 34 36 37 40 41 43 45 46 50 51 52 53 54 56 57 58 59 63 64 65 71 74 77 80 84 85 88 89 90 91 92 93 98 99 605 35 40 56 58 75 78 705 08 28 40 47 48 50 81 802 99 949 56 68 70 90 94 99

8006 07 12 13 24 28 31 32 39 44 47 48 52 131 41 42 44 45 49 53 55 67 68 69 71 74 75 78 81 83 86 88 92 202 15 38 311 13 27 32 35 41 77 426 28 77 79 80 81 83 93 97 500 02 30 34 35 37 45 49 50 72 74 84 86 90 93 94 97 617 23 40 43 55 63 65 94 700 70 806 12 13 57 58 78 79 85 87 91 92 93 97 99 904 05 06 18 37 44 57 58 60 63 64 67 70 71 74 81 85

9003 42 47 55 61 107 41 90 216 36 37 43 48 51 55 59 65 66 74 76 78 79 82 84 85 91 92 93 97 315 18 20 23 41 42 44 45 48 50 51 54 56 59 61 64 67 68 73 78 83 84 85 87 89 91 96 97 99 402 04 05 06 08 12 14 18 19 22 23 27 28 30 31 32 34 35 38 40 44 51 60 61 63 65 67 68 70 73 75 90 501 02 08 11 12 24 26 32 35 39 41 44 46 51 60 66 67 71 72 77 79 81 82 84 టు 87 90 91 96 606 07 14 25 26 32 40 47 48 51 57 58 70 71 74 టు 78 80 టు 86 89 90 92 టు 95 97 98 700 టు 04 06 07 10 11 13 14 16 17 18 22 24 25 26 28 29 45 46 48 49 53 54 56 59 65 67 69 టు 76 78 79 80 85 87 89 టు 92 94 800 09 15 70 79 85 86 89 901 03 29 51 55 60 62 63 64 68 74 76 78 79 92 94 97

10002 03 07 09 10 11 14 19 22 26 30 31 35 36 40 42 44 66 103 05 07 09 15 24 25 28 30 31 37 38 45 46 49 50 51 53 57 70 71 73 74 77 78 80 82 86 88 93 201 03 37 57 58 59 89 92 93 94 98 99 300 08 39 42 58 78 412 35 37 537 38 41 44 45 51 53 57 59 65 70 73 88 90 94 602 05 08 11 21 22 23 29 31 34 38 59 677 84 714 18 33 38 52 58 63 68 69 72 74 91 823 25 35 40 43 64 69 73 78 79 94 902 07 14 25 37 38 43 54 55 58 63 67 77 81 83 94

11004 10 13 19 103 22 33 41 51 66 67 70 80 85 87 90 92 93 200 07 08 17 25 38 39 41 54 63 66 69 77 85 88 90 94 313 14 21 22 69 72 79 411 51 72 74 77 78 97 500 25 35 36 46 629 46 52 56 63 65 75 93 701 02 41 69 70 78 811 25 34 46 63 65 68 904 07 19 44 46 61 62 71 72 73 75 76 87 90 96

12004 05 07 10 11 13 15 16 18 19 20 22 23 24 31 34 35 40 45 47 50 53 54 62 64 66 88 109 11 15 16 18 22 23 27 31 36 38 40 41 91 208 10 17 23 33 37 38 95 319 20 25 65 70 82 88 98 403 08 43 45 63 516 43 50 53 56 58 93 629 33 35 46 68 85 700 20 21 23 25 44 47 54 64 65 66 72 86 94 838 44 850

13084 92 94 99 122 23 45 51 53 58 59 61 63 65 70 73 75 77 78 89 97 200 01 02 08 14 20 47 300 45 87 401 09 14 20 21 24 25 27 28 30 48 52 55 63 66 69 71 75 79 82 96 505 07 09 20 21 22 28 32 36 44 45 51 52 54 56 58 61 66 68 71 75 77 81 83 89 93 602 17 28 31 36 69 83 729 31 46 63 65 67 68 70 79 90 94 824 30 37 43 67 72 80 92 99 901 03 07 130 14 టు 16 22 24 26 33 36 38 39 45 46 56 67 71 72 81 86

